ANDHRA JYOTI VIJAYAWADA Regd No HVJ 37

★★★★ Telephones : 74212 74343

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

మీ పుట్టినరోజునాడు కుటుంబ సభ్యులకు పరిచయం చేయండి.

వెల : 60 పైసలు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 150

విజయవాడ, డిసెంబరు 2, 1975 మంగళవారం

6 పేజీలు
25 పైసలు

తే. 1-12-75న తెనాలిలో
గొప్ప ప్రారంభము

నవీన వర్ణములతో, పడువలెని దుదికుటుంబైన బకరీప్రైస్, బిరెస్ ఎలావు, మటన్ ఎలావు, కోడిబిర్యాని, రొయ్యప్రై, చేపప్రై మా ప్రత్యేకత. ఖరీదైన కార్యములకు, తిన్నవారు అప్పటికైనా వెళ్లుటకు వేయబడును ఒకసారి దయచేయు ప్రార్థన.

యూనియన్ క్లాస్ మిలటరీ భోజన హోటల్
బస్టాండుప్రక్కన చెంతైన.
ప్రో U. చలపతిరావు, తెనాలి.

కేంద్రంలో మంత్రులుగా శ్రీ ధిల్లాన్, శ్రీ బన్సీలాల్ ప్రమాణ స్వీకారం

శ్రీ భగత్, శ్రీ రామ్ సేవక్‌లు కూడా ప్రభుత్వంలో చేరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 1— కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా శ్రీ జి. ఎస్. ధిల్లాన్, శ్రీ బన్సీలాల్ నేటి ఉదయం ఇక్కడి రాష్ట్రపతి భవనంలో నిరాడంబరంగా జరిగిన ఉత్సవంలో ప్రమాణ స్వీకారం చేశారు.

నిన్న రాత్రి కొత్తగా నియమితులైన నలుగురు సహాయ మంత్రులలో ఇద్దరు శ్రీ హెచ్. కె. ఎల్. భగత్, శ్రీరామ్ సేవక్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

శ్రీ బన్సీలాల్

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ వ్యానెల్ దుస్తులో కొత్త మంత్రుల చేత పదవీ స్వీకారం చేయించారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, అపె ఇతర మంత్రివర్గ సహచరులు ఈ ఉత్సవానికి హాజరైనారు.

కొత్తగా సహాయ మంత్రులుగా నియమితులైనవారిలో మిగిలిన ఇద్దరు శ్రీ పితల్ గాడ్గిల్ డాక్టర్ వి. ఎస్. పయ్యాడ్ మహమ్మద్ ప్రసుతం న్యూయార్కులో వున్నందున నేడు ప్రమాణస్వీకారోత్సవానికి హాజరుకాలేకపోయారు. వారు భారత ప్రతినిధి వర్గంలో సభ్యులుగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొంటున్నారు. వారు రాష్ట్రపతి శ్రీ అహమ్మద్ రేపు ప్రారంభం కానున్న కొమ్మిక్రోలాల ఈటిపు, మూడవ వర్షదినమునుండి తిరిగి వచ్చిన తర్వాత ప్రమాణ స్వీకారం చేస్తారు.



శ్రీ జి. ఎస్. ధిల్లాన్

శ్రీ ధిల్లాన్, శ్రీ బన్సీలాల్ ఇంగ్లీషులోను, శ్రీ భగత్, శ్రీరామ్ సేవక్ హిందీలోను ప్రమాణ స్వీకారం చేశారు.

పదిహేను పదిపాలనేవు జరిగిన ఈ ఉత్సవానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా కూడా హాజరైనారు.

రవాణా, నౌకా వాణిజ్య మంత్రిగా శ్రీ ధిల్లాన్

శ్రీ ధిల్లాన్ రవాణా, నౌకా వాణిజ్య శాఖను స్వీకరిస్తారు. ఇప్పటివరకు ఈ పదవిలోవున్న శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ రాజీనామా చేశారు. శ్రీ బన్సీలాల్ పోర్టు ఫోలియో లేని మంత్రిగా వుంటారు.

శ్రీ భగత్ పర్సన్నెల్, గృహవ్యవహారాల శాఖలో సహాయ మంత్రిగా వుంటారు. శ్రీ రామ్ సేవక్ ఆరోగ్య, కుటుంబ నియంత్రణశాఖ సహాయమంత్రి పదవిని నిర్వహిస్తారు.

శ్రీ బన్సీలాల్ హరియానా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి కేంద్ర మంత్రివర్గంలో చేరారు. కొత్తమంత్రులు నలుగురు నేడు దేవుని పేరిట ప్రమాణ స్వీకారం చేశారు.

కేంద్ర మంత్రివర్గం నుంచి శ్రీ స్వర్ణ సింగ్, శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, శ్రీ కె. ఆర్. గణేశ్, శ్రీ ఆర్. కె. ఖాడిల్కార్ రాజీనామా చేశారు.

నాలుగేళ్ళ తర్వాత తిరిగి ప్రభుత్వంలో చేరిన వ్యక్తి

చౌదరి రామ్ సేవక్ దాదాపు నాలుగేళ్ళ తర్వాత తిరిగి కేంద్ర మంత్రి వర్గంలో చేరారు. ఈయన 1966 డిసెంబరు 14 నుంచి 1971 మార్చి 18 వ తేదీ వరకు ఓడిశా వ్యవసాయ శాఖలో ఉపమంత్రిగా వున్నారు.

1962 లో ఈయన లోకసభకు ఎన్నికైనారు. 1967 నవంబర్ 13 నుంచి 1969 ఫిబ్రవరి 14 వరకు ఈయన ఉక్కు గనుల శాఖలో కూడా ఉపమంత్రిగా పని చేశారు. లోకసభలో డిప్యూటీ చీఫ్‌విప్‌గా వున్నారు. కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి కూడా.

శ్రీ జి. ఎస్. ధిల్లాన్

శ్రీ గురుదయాల్ సింగ్ ధిల్లాన్ 1969 లో లోకసభ స్పీకరుగా ఎన్నికైనారు. ఈయన 1971 లో జనరల్ ఎన్నికల అనంతరం తిరిగి అదే పదవికి ఎన్నికైనారు. ఈయన వయస్సు 60 సంవత్సరాలు.

శ్రీ ధిల్లాన్ స్వాతంత్ర్య, కార్మిక ఉద్యమాలలో పాల్గొన్నారు. ప్రముఖ పత్రికా రచయిత 1948 నుంచి పంజాబ్ శాసన సభ సభ్యుడుగా వుంటూ, 1954లో అదే సభకు స్పీకర్ అయ్యారు. 1967లో లోక సభకు ఎన్నిక అయ్యేముందు పంజాబ్ మంత్రివర్గంలో కూడా సభ్యుడుగా వున్నారు.

లోకసభ స్పీకరుగా శ్రీ ధిల్లాన్ పెక్కు విదేశాలలో పర్యటన జరిపారు. అనేక అంతర్జాతీయ పార్లమెంటరీ, తదితర మహాసభలలో పాల్గొన్నారు. ఇటీవలి వరకు కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభకు అధ్యక్షుడుగా వున్నారు.

నక్సలైట్ ఖైదీలు భూమయ్య, కిష్టాగౌడ్‌ల ఉరిశిక్ష అమలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 1— ఇద్దరు నక్సలైట్ ఖైదీలు శ్రీ భూమయ్య, శ్రీ కిష్టాగౌడ్‌లను చంచలగూడా సెంట్రల్ జైలులో నేటి తెల్లవారుజామున ఉరి తీసినట్లు అధికార రీత్యా ప్రకటించారు. ఈ ఇద్దరికీ నాలుగు సంవత్సరాల క్రితం ఒక హత్య కేసులో ఉరిశిక్ష విధించడం జరిగింది.

కిష్టాగౌడ్ వయస్సు 48 సంవత్సరాలు భూమయ్య వయస్సు 41 సంవత్సరాలు వారి ప్రాణరక్షణ కోసం హామీజెలు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైన తరువాత నేటి తెల్లవారుజామున వారిని గంటలకు అధికారుల సమక్షంలో జైలు ఆవరణలో ఉరి తీశారు.

క్షమాభిక్ష పెట్టమని రాష్ట్రపతికి పిటిషన్ పెట్టుకోవడంవల్ల ఆ యిద్దరి ఉరిశిక్ష అమలు రెండుసార్లు వాయిదావేయబడింది.

ఆదిలాబాద్ జిల్లా అసిఫాబాద్ తాలూకాలోని భూస్వామి లచ్చుపటేల్ హత్యచేశారన్న అరోపణపై 1971లో భూమయ్య కిష్టాగౌడ్‌లను అరెస్టుచేశారు. ఆ సంవత్సరం సెప్టెంబరులో తొలిసారి ఆ ఇద్దరికి మరణశిక్ష విధించారు. మరి నెలగారికి యావజ్జీవ జైలుశిక్ష విధించారు. 1972లో హైకోర్టు ఆ మరణ శిక్షలను ఖాయపరిచింది.

అప్పటినుంచి ఆ ఇద్దరు ఖైదీలను నిజామాబాద్ జైలులో ఉరిశిక్ష అమలు జరిపేటందు వారి ప్రాణాలను కాపాడడానికి హామీజెలు. పౌర హక్కుల రక్షణ సంఘాలు ఆందోళన ప్రారంభించాయి.

ఆ ఇద్దరికి ప్రాణభిక్ష పెట్టవలసిందని కోరుతూ వందలాది మంది సంతకాలు చేసిన పిటిషన్లు రాష్ట్రపతికి పంపించడం జరిగింది.

ఉరి నిండాల వద్దకు తీసుకుపోయే కొద్ది నిముషాల ముందు ఉరిశిక్ష అమలును నిలుపుదల చేస్తూ గత సంవత్సరం నవంబరు 26 వ తేదీన ఢిల్లీ నుంచి ఉత్తర్వులు రావడంవల్ల ఆ యిద్దరు ఉరికంబం ఎక్కడం తప్పింది.

రెండవ పర్యాయం గత మే నెల 11 వ తేదీన శ్రీ చిన్నపరెడ్డి, శ్రీ ఎ. గంగాధరరావులతో కూడిన హైకోర్టు వకేషన్ బెంచ్ మే 10వ తేదీ అర్ధరాత్రి ఉరిశిక్ష అమలుకు స్టే ఇవ్వడంతో వారు కొనసాగుతూ వచ్చారు.

నిన్న కూడా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు చివరి నిముషంలో ఆ ఇద్దరి ప్రాణ రక్షణకు విఫలయత్నం చేశారు.

రాష్ట్రంలో దాళ్వా పంటకు రిజర్వు బ్యాంకు సహాయం

30 కోట్ల మేరకు అందగలదని మంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 1— రాష్ట్రంలోని రైతులకు వచ్చే రెండవ పంట కోసం స్వల్పకాలిక ఋణాలుగా 30 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం చేయడానికి రిజర్వుబ్యాంకు అంగీకరించింది.

ఈ వివరాలను రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి శ్రీ చొక్కారావు నేడిక్కడి విలేకరులకు తెలియజేశారు. కడచిన సంవత్సరం రాబీ పంటకు పది కోట్లు మాత్రమే ఇచ్చినందని కూడా ఆయన పేర్కొన్నారు.

అక్టోబరు అఖరులో కూడా రాష్ట్రంలో భారీవర్షాల వలితంగా పంటలకు వాటిల్లిన నష్టంగురించి ప్రస్తావిస్తూ, తెలంగాణాలో వరి, ఇతర ప్రాంతాలలో మెట్ట పంటలు దెబ్బతిన్నాయని ప్రకటించారు.

మంత్రి శ్రీ చొక్కారావు పంటలకు ఎంతమేరకు నష్టం వాటిల్లినదీ చెప్పలేదు. అయితే, పంటలుపోయిన ప్రాంతాలలో సహాయ చర్యలు చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించినట్లు వివరించారు.

రాష్ట్రంలో తెరవలేకుండా వానలు పడడంవల్ల రెండవ పంట నాట్లు ఆలస్యమైనాయని, ఏది ఏమైనప్పటికీ రెండవ పంట ఉత్పత్తి సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తున్నదని శ్రీ చొక్కారావు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ దీక్షిత్

న్యూఢిల్లీ, డిసెంబరు 1— కేంద్ర మంత్రివర్గంనుంచి రాజీనామా చేసిన రవాణా, షిప్పింగ్ శాఖల మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా నియమితులైనట్లు తెలుస్తున్నది.

జిల్లా మేనేజర్లను అదేశించినట్లు కూడా ఆయన తెలిపారు.

రంగుపోయిన మొక్కజొన్నలకు క్వింటాల్ 64 రూపాయల వంతున ఫుడ్ కార్పొరేషను కొనుగోలు

చేస్తున్నట్టు ప్రభుత్వానికి సమాచారం అందినందువల్ల ఫుడ్ కార్పొరేషన్ దృష్టికి ఆ సంగతి తీసుకొనిపోయినట్లు, రంగు పోయినట్లు చెప్పబడుతున్న మొక్కజొన్నల పరీక్ష జరిగినట్లు, అయితే రంగు పోయినందువల్ల పౌష్టిక తగ్గలేదని విదితమైనట్లు రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు ప్రకటించారు.

నాలుగు రోజుల పర్యటనకు ఫోర్డ్ పీకింగ్ ఆగమనం

పీకింగ్, డిసెంబరు 1— ప్రెసిడెంట్ ఫోర్డ్ నేడు ఇక్కడికి వచ్చారు. ఆయన నాలుగు రోజులపాటు చైనాలో పర్యటిస్తారు.

విమానాశ్రయంలో ఉపప్రధాని హుషియావో - సింగ్ స్వాగతం చెప్పగలరని చైనా ప్రభుత్వం ప్రెసిడెంట్ ఫోర్డ్ పీకింగ్ చేరిక మునుపు తెలియజేసింది.

హుషియావో-సింగ్ అస్వస్థతతో వున్న ప్రధాని చౌ-ఎన్-లై బాధ్యతలను పెక్కింటిని స్వీకరించారు.

ప్రెసిడెంట్ ఫోర్డ్ ఆయన సతీమణి విదేశాంగ మంత్రి కిసింజర్‌లకు చైనా మొదటి ఉప ప్రధాని హుషియావో సింగ్, ఉపప్రధాని లి-షియన్-నియన్ విదేశాంగ మంత్రి ఛియో-క్వాన్-హువా, చైనాలోని అమెరికా రాయబారి జార్జిబుష్, కనిష్ఠ దౌత్యప్రతినిధులు స్వాగతం చెప్పారు.

పీపుల్స్ డాంగ్ అమెరికా చైనా జాతీయ గీతాలను ఆలపించాయి. ప్రెసిడెంట్ ఫోర్డ్ శ్రీ తెంగ్ వెంట రాగా చైనా విమానదళం, సైన్యం, దౌత్యదళం గౌరవ వందనాన్ని స్వీకరించారు.

అనంతరం వాయుకురిడుపుట విమాన్రాశయ భవనంలో బాధులు తీరిన చైనా, అమెరికా ప్రముఖులతో కరచాలనం చేశారు.

1972 ప్రెసిడెంట్ నిక్సన్ పీకింగ్ వచ్చినపుడు ఏర్పాటైన స్వాగతోత్సవం పలెసి ఈ సారి కూడా ఏర్పాటైంది.

ప్రెసిడెంటు ఫోర్డుకు ఇచ్చే స్వాగతం స్నేహపూరితమైనదని, సరియైనదని చైనా అధికారులు అభివర్ణించారు. అయితే పీకింగ్‌లో పూర్తి రాజ్యాంగ సంబంధాలు గల దేశాధినేతలకు ఇచ్చే స్వాగతమంతి స్థాయిలో జరుగలేదు.

అధికారరీత్యా స్వాగతంచెప్పే బృందం కాకుండా 90 మంది అమెరికన్లతోసహా మొత్తం 150 మంది విదేశీ విలేకరులు మినహా ఎవరికైనా విమానాశ్రయం అంటా భారీ పంది

విమానాశ్రయం నుంచి నగరానికి దారి పొడవు (18 మైళ్ళు)నా ఎలాంటి అలంకారాలుగాని, ప్రత్యేక సమూహంగానిలేకు.

హరియానాలో శ్రీ బనార్సీదాస్‌గుప్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

చండీగఢ్, డిసెంబరు 1— హరియానా ముఖ్యమంత్రిగా శ్రీ బనార్సీదాస్ గుప్త నేటి ఉదయం ప్రమాణ స్వీకారంచేశారు.

ఇంతకుముందు ముఖ్యమంత్రిగావున్న శ్రీ బన్సీలాల్ కేంద్ర క్యాబినెట్‌లో పోర్టు ఫోలియో లేని మంత్రిగా చేరడంలో ఇప్పుడు శ్రీ బనార్సీదాస్ గుప్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఇంతకుముందు ముఖ్యమంత్రిగా వున్న శ్రీ బన్సీలాల్ కేంద్ర క్యాబినెట్‌లో పోర్టు అతిథి గృహం లాన్స్‌లో గవర్నర్ బి. ఎన్. చక్రవర్తి ఈ ప్రమాణాలు చేయించారు. శ్రీ గుప్త మంత్రివర్గంలో ఎనుగురు క్యాబినెట్ మంత్రులు, నలుగురు స్టేట్ మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఆర్. ఎస్. మిత్తల్ మాత్రం పరకాలలో అక్కడికు రాలేక పోయినందున ప్రమాణ స్వీకారం చేయలేదు.

1966 లో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత అయిన ముఖ్యమంత్రులలో శ్రీ గుప్త నాల్గవవారు.

ప్రమాణ స్వీకారోత్సవం అయిన వెంటనే శ్రీ గుప్త, ఆయన మంత్రివర్గ సహచరులు శ్రీ బన్సీలాల్‌ను, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ అర్స్‌ను కలవడానికి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

1967-68 సంవత్సరాలలో ఈ రాష్ట్రం 15 నెలలపాటు శ్రీ రావు బీరేందర్ సింగ్ నాయకత్వాన యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటుకింపుంది.

శ్రీ గుప్త గత రాత్రి ఢిల్లీలోవున్నారు. నేటి ఉదయం విమానంలో వచ్చారు. వర్మజనలో వున్న గవర్నరు అక్కడ వున్నారు.

శ్రీ గుప్త జీవిత సంగ్రహం

హరియానా నాల్గవ ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణస్వీకారంచేసిన శ్రీ బనార్సీదాస్ గుప్త శ్రీ బన్సీలాల్ పక్షపాతుడు.

రద్దయిన మంత్రివర్గంలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగా పనిచేశారు.

శ్రీ గుప్త 1919 సంవత్సరం సెప్టెంబరు 13 వ తేదీన భివాని జిల్లాలోని పన్ హెడ గ్రామంలో జన్మించారు.

స్వాతంత్ర్యం రాకపూర్వం ఆయన కాంగ్రెసు సోషలిస్టు పార్టీ సభ్యుడు. 1938 లో ఆయన రాజకీయాలలో ప్రవేశించారు. రాష్ట్రంలో ప్రజాపండల్ ఉద్యమం నిర్మించడంలో ప్రారంభించడంతో ఆయన రాజకీయ జీవితం ప్రారంభించారు.

1942లో శ్రీ గుప్త అరు నెలలపాటు జైలు శిక్ష అనుభవించారు. జైలునుంచి విడుదల అయిన తరువాత, క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా ఆయనను మూడు సంవత్సరాలపాటు బ్రిటిష్ ప్రభుత్వం డిటెన్షన్‌లో వుంచింది.

శ్రీ గుప్త 1958 నుంచి 1960 వరకు హిస్సార్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడుగా పనిచేశారు. 1968 నుంచి 1972 వరకు హరియానా ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా శ్రీ గుప్త పనిచేశారు.

1968లో జరిగిన మధ్యంతరం ఎన్నికలలో భివాని నియోజకవర్గంనుంచి శ్రీ గుప్త అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

గోలన్ హైట్స్‌లో సమితి సేన ఉనికి 6 నెలలు పొడిగింపు

న్యూయార్క్, డిసెంబరు 1— గోలాన్ హైట్స్‌లో సమితి సేనల శాంతి పరిరక్షణ బాధ్యతల గడువును మరొక ఆరు నెలలపాటు పొడిగించవలెనని భద్రతా వంతం నిన్న రాత్రి తీర్మానించింది.

ఇజ్రాయెల్—సిరియాల మధ్య తటస్థ వైన్యంగా వ్యవహరిస్తున్న సమితి సేన గడువు నేటితో తీరిపోవలసి వుంది.

ఎలాంటి వ్యతిరేకత లేకుండా ఈ గడువు పొడిగింపు తీర్మానాన్ని భద్రతా వంతం ఆమోదించింది. అయితే చైనా, ఇరాక్ ఓటింగ్‌లో పాల్గొనలేదు.

సమితి సైన్యం రాష్ట్ర 1976 మే 30 వ తేదీవరకు పొడిగించిన ఈ తీర్మానం జనవరి 12 వ తేదీన పాలస్తీనా సమస్యతోపాటు పశ్చిమాసియా సమస్య పైనకూడా చర్చకు అవకాశం కల్పించింది.

ఇజ్రాయెల్ ఆరోపణ

గోలన్ హైట్స్‌లో సమితి సేనల గడువు పొడిగించేందుకు ఎరతులు విరించడంలో సిరియా బెదరింపుల ఎర్రతిని అమలు పరిచిందని ఇజ్రాయెల్ ఆరోపించింది.

లోకం తీరు

"ప్రమీలను పోలీసుల సహాయంతో పోలీసు స్టేషన్లో వివాహం చేసుకున్నారట!"

"ఈ పద్ధతి మంచిదే. ఏ అత్మహత్యో చేసుకుని తల్లిదండ్రులను పోలీసు స్టేషన్ చుట్టూ తిప్పకుండా!"

విజయవాడలో సిటీబస్సు ప్రమాదం; ఒకరి మరణం

విజయవాడ, డిసెంబరు 1— ఇక్కడి గాంధీనగరంలో రాయల్ ఆఫీసు వద్ద నేటి మధ్యాహ్నం జరిగిన సిటీ బస్సు ప్రమాదంలో ఒకరు మరణించినట్లు తెలియవచ్చింది

COLLEGE OF
TECHNOLOGY & ENGINEERING

Opp II Town Police Stn, Dabagardens, VISAKHAPATNAM-4 | Opp Kamma Hostel, Governorpet VIJAYAWADA-2 | 110, S D Road, Paradise X Roads, SECUNDERABAD-3.

ఈ దిగువ ఇంజనీరింగ్ డిప్లమాలను మరియు డిగ్రీలను

ఉద్యోగులకు, నిరుద్యోగులకు Postal/Personal శిక్షణ పొందుటకు ప్రవేశము ఒకటి ప్రాస్పెక్టస్ ఎంపి 4/- నగదు లేక M O ద్వారా.

1 A.M.I.E - స్టూడెంట్షిప్ సెక్షన్ 'A' & B
2 A.M.I.L.T.E (ఎలక్ట్రానిక్స్) - స్టూడెంట్షిప్ సెక్షన్ 'A' & 'B'
3 A.M.Ae.S.I (ఏరోనాటికల్) - స్టూడెంట్షిప్, సెక్షన్ 'A' & 'B'
4 A.M.I.I.Chem.E (కెమికల్) - స్టూడెంట్షిప్ పార్టు, I & II
5. I.E.R.E (ఎలక్ట్రానిక్స్ మరియు టెలిమాటిక్ ఇంజనీరింగ్) (U-K) ఈ కైపోర్సులన్నీ B.E డిగ్రీకి సమానము
6 A.M.I.A.E (ఆటోమొబైల్) - స్టూడెంట్షిప్, సెక్షన్ 'A' & 'B'
7 L.C.E, L.M.E, L.E.E & L.E.C.E - (సర్టిఫికేట్ కోర్సులు)

ప్రవేశ అర్హత - మెట్రిక్, ఇంటర్మీడియట్ లేదా యస్.యస్.సి.

ఇంజనీరింగ్ డిప్లమా మెట్రికు కానివారు దిగువ కోర్సులకు అర్హులు

8 Auto Tele Mechanic 9 Refrigeration & Air-Conditioning 10 Draughtsman II ITI Standard (a) ఆటోమోటివ్ (b) కార్పెంటర్ (c) వెల్డింగ్ (d) ఎంక్రోచింగ్

సౌకర్యములు - లైబ్రరీ, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు హాస్టల్ వసతి

ఆఫీసు వేళలు: 9 A.M. to 1 P.M. & 5 P.M. to 8 P.M.
ఆదివారము: 9 A.M. to 2 P.M.

ప్రిన్సిపాల్
B. N. REDDY, B.E.M.I.E. (I).
లిఫ్ ఇంజనీర్ (Retd.)
సికింద్రాబాద్.

సమిక్ 10-12-75

కేంద్రంనుంచి స్వర్ణసింగ్, దీక్షిత్ నిష్క్రమణ

బన్సీలాల్, ధిల్లాన్‌లకు క్యాబినెట్‌లో స్థానం

సహాయమంత్రులు ఖాడిల్కార్, కె. ఆర్. గణేశ్ కూడా రాజీనామా

న్యూఢిల్లీ, నవంబరు 30—

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తమ మంత్రివర్గంలో నేటి రాత్రి ముఖ్యమైన మార్పులు చేశారు.

లోకసభ స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిల్లాన్‌ను, హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్‌ను కేంద్రంలో మంత్రులుగా తీసుకొన్నారు.

రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్, రవాణా, షిప్పింగ్ శాఖల మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ రాజీనామాలవల్ల క్యాబినెట్‌లో ఏర్పడిన ఖాళీ స్థానాలలో వారిరువురిని నియమించారు.

కేంద్ర సరఫరాలు, పునరావాస శాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కార్, పెట్రోలియం, రసాయనిక పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ కూడా తమ పదవులను త్యజించారు.

కేంద్రంలో సహాయ మంత్రులుగా నిర్వహించారు. గృహవసతికల్పన శాఖలో శ్రీ హెచ్. కె. ఎల్. భగత్, పెట్రోలియం, రసాయనాల శాఖలో శ్రీ పీలూ మోదీ, రైల్వే కంపెనీ వ్యవహారాల శాఖలో శ్రీమతి వి. వి. పద్మనాభన్, ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖలో శ్రీ రామ్ సేవక్ విధులను నిర్వహిస్తారు.

శ్రీ బన్సీలాల్ హరియానా రక్షణ మంత్రిగా వుంటారు.

శ్రీ ధిల్లాన్, పెట్రోలియం, రసాయనాల శాఖలను నిర్వహిస్తారు.

ప్రధానిచే రక్షణ శాఖ నిర్వహణ

ఇంత వరకు శ్రీ స్వర్ణసింగ్ నిర్వహించిన రక్షణ శాఖను తాత్కాలికంగా ప్రధాని స్వయంగా చేపడతారు.

శ్రీ స్వర్ణసింగ్ 1952 నుంచి కేంద్ర క్యాబినెట్ సభ్యుడుగావున్నారు. కేంద్రంలో మంత్రిగా అత్యధికకాలం పనిచేసిన వారిలో ఆయన ఒకరు.

విదేశ వ్యవహారాలు, ఆర్థికంలో కీలక పోర్టుఫోలియోలు ఆయన నిర్వహించారు.

శ్రీ స్వర్ణ సింగ్

శ్రీ రఘురామయ్యకు అదనపు శాఖలు

పర్యాటక, హౌసింగ్ శాఖల మంత్రి శ్రీ కె. రఘురామయ్య, శ్రీ ఆర్. కె. ఖాడిల్కార్ శాఖలను కూడా వ్రస్తులానికి నిర్వహిస్తారు.

హౌసింగ్ శాఖలోని ఉపమంత్రి శ్రీ దిల్బీర్ సింగ్ రవాణా, షిప్పింగ్ శాఖల ఉపమంత్రి అయినారు.

రాజీనామాలకు కారణాలు

ఈరోజు బాలాకాండంగా మంత్రి పదవులో వున్నానని, ఇతరులకు చోటు చేయవలసిన సమయం వచ్చినదని శ్రీ స్వర్ణ సింగ్ తమ రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

వచ్చే సంవత్సరారంభంలో కాంగ్రెసులో తన సభ్యత్వం గడువు ముగుస్తుందని, తాను తిరిగి పోటీ చేయదలచలేదని అందుచేత పదవీ విరమణ చేయదలిచానని శ్రీ దీక్షిత్ తమ రాజీనామా లేఖలో వివరించారు.

రాజీనామా చేసిన మంత్రులు ప్రధానికి మద్దతు

రాజీనామా చేసిన వారందరు గుడ మంత్రులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వానికి, ఆమె విధానాలకు పూర్తి మద్దతు ప్రకటించారని అధికార వర్గాలు పేర్కొన్నారు. అతిత్వరలో వీరందరికి వారి అనుభవ విశేషాలు అందుబాటులో వుండగలవని ప్రధాని ఆశిస్తున్నారు.

1975 డిసెంబరు 2 మంగళవారం	1975 డిసెంబరు 3 బుధవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర కార్తీక బహుళ చతుర్దశి: ఉ॥ 5-32 విదియ: ఉ॥ 7-41 వ: ఉ॥ 11-28 నుండి 12-52కు అమృతాన్వ: తె॥ 4.22 అమృతాది: తె॥ 5-58	శ్రీ రాక్షస నామ సంవత్సర మార్గశిర శు॥ పాడ్యమి: తె॥ 4-32 తేజ్య: తె॥ 5-10 పర్వ్యం: ఉ॥ 12-22 నుండి 1-55 వరకు

ఆంధ్రజ్యోతి

తమసోమా జ్యోతిర్గమయ

కేంద్రంలో మార్పులు

ప్రధాన మంత్రి తన మంత్రివర్గంలో మరొక సారి పెద్ద మార్పులే చేశారు. కొందరు పాతవారు నిష్క్రమించగా, కొందరు కొత్త వారు ప్రవేశించారు.

ముఖ్యమైన మార్పు శ్రీ స్వర్ణసింగ్ విశ్రమణ, రక్షణ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ స్వర్ణసింగ్ 1952 నుంచి ఇప్పటివరకు కేంద్రంలో ఏదో ఒక శాఖలో అనిచ్ఛిన్నంగా కొనసాగుతున్నారు. వర్క్స్ హౌసింగ్ శాఖ, వాణిజ్యం, పరిశ్రమల శాఖ, ఉక్కు, గనుల శాఖ, రైల్వేలు, విదేశాంగ శాఖ, రక్షణ శాఖ మొదలైన వివిధ మంత్రిత్వ శాఖలలో ఏది అప్పగించినా ఆయన తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. బంగ్లాదేశ్ విమోచన సమరం మొదలైన ముఖ్య ఘట్టాలలో ఆయన దౌత్య నీతి దేశానికి ఎంతగానో ఉపయోగపడింది. శ్రీ జగ్జీవన్‌రాం తర్వాత ఎంత కాలం కేంద్రంలో మంత్రిగా కొనసాగినవారు ఘనుడు లేరు. ఆయన స్వయంగా పేర్కొన్నట్టు బహుశా ఈ కారణం వల్లనే ఆయన నిష్క్రమణ జరిగినట్టు అనుకోవాలి.

శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఇటీవలనే కేంద్ర మంత్రివర్గంలోకి వచ్చినప్పటికి ఆయన కూడా రాజీనామా ఇచ్చారు. ఉత్తర ప్రదేశ్ రాజకీయాలలో అఖిల భారత స్థాయిలో కూడా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలలో ఆయన అరితేరిన వ్యక్తి. కీర్తి శేషులు శ్రీ బంధూఖాన్ దేశాయ్ తర్వాత కొంతకాలంగా ఖాళీగా వున్న ఆంధ్రప్రదేశ్ గవర్నరు పదవి ఆయన నియమితులైనట్టు తెలుస్తున్నది.

కేంద్రం అధికారంనాడు జరిగిన మరి రెండు ముఖ్యమైన మార్పులు క్యాబినెట్ హోదా మంత్రులుగా శ్రీ బన్సీలాల్, శ్రీ ధిల్లాన్‌ల నియామకం. శ్రీ బన్సీలాల్ 1914 నుంచి హర్యానా ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. పెక్కు ఇతర రాష్ట్రాలలో వలె హర్యానాలో కూడా కాంగ్రెసులో వర్గ విభేదాలున్నాయి. శ్రీ బన్సీలాల్‌ను తొలగించాలన్న ఒత్తిడి కూడా కొంతకాలం క్రిందట వుండేది. అయితే, రాజకీయమైన అస్థిరత్వానికి పేరుపడిన హర్యానాలో ఆయన అన్ని ఒడుదుడుకులను, వ్యతిరేకతలను తట్టుకొని నిలబడడం ఆయన రాజకీయ చతురతకు నిదర్శనం. ఇంతేకాక, ఆయన ముఖ్యమంత్రిత్వ కాలంలో హర్యానా సాధించిన సర్వతోముఖాభివృద్ధి ఆయన సామర్థ్యానికి నిదర్శనం.

శ్రీ ధిల్లాన్ 1969 నుంచి లోకసభ స్పీకర్‌గా వుండి అన్ని పార్టీల గౌరవాభిమానాలను చూరగొన్నారు. స్పీకర్ పదవి బహుశా ఏ మంత్రి పదవికంటె చాలా క్లిష్టమైనది. ఓర్పు, నేర్పు, సమయస్ఫూర్తి పుణ్యాలంగా వున్నవారు తప్ప ఆ పదవిలో రాణించలేరు. శ్రీ ధిల్లాన్ ఈ లక్షణాలతో పాటు హాస్యచాతుర్యం కూడా సమృద్ధిగా కల వ్యక్తి. ఆయన మంత్రిగా నియుక్తం కావడం శక్తిసామర్థ్యాలను నిరూపించుకోగలరని ఆశించవచ్చు.

రక్షణ శాఖ నుంచి శ్రీ స్వర్ణసింగ్ వైదొలగినందున ఆ బాధ్యతలను కూడా ప్రధాని శ్రీమతి గాంధి తాత్కాలికంగా నిర్వహించడానికి నిశ్చయించారు. అయితే, ఇది కీలకమైన, గురుతరమైన బాధ్యతలతోకూడిన శాఖ; పూర్తికాలాన్ని వినియోగించగల మంత్రి అవసరమైన శాఖ కూడా. దీన్ని ప్రధాన మంత్రి ఎంతోకాలం నిర్వహించడం కష్టం కనుక, బహుశా త్వరలో కేంద్రంలో మరి కొన్ని మార్పులు జరగగలవనే అనుకోవచ్చు.

సంగీత వాద్యకారులు

శ్రీ జయప్రకాశ్ ఆరోగ్యం మెరుగుపడ్డ

బొంబాయి, డిసెంబరు 1— పశ్చిమ ఎడు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విన్న ర్తి బాగా నిద్రపోయారనీ, ఆయన ఆరోగ్యం మంచి అల్పాహారం తీసుకున్నారనీ డాక్టరు కాంతిలాల్ మెహతా ప్రకటించారు. మధ్యప్రదేశ్ మాజీ ఎం. పి. సి. సింగ్, సుబ్రహ్మణ్యస్వామి, శ్రీమతి ఆర్. ఎ. సింగ్ ప్రభృతులు ఆయన్ను పరామర్శించారు.

భారత వైమానిక దళాధిపతి శ్రీలంక పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబరు 1— వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఓ. పి. మెహ్రా డిసెంబరు మూడవ తేదీనుంచి ఒక వారం రోజులపాటు శ్రీలంకలో పర్యటన జరుపుతారు. శ్రీలంక వైమానిక దళాధిపతి ఆహ్వానంపై కొలంబోలో నడుస్తూన్న ఎయిర్ చీఫ్ మార్షల్ మెహ్రా ఆదివారం చర్చలు జరుపుతారు. అక్కడ వైమానిక స్థావరాలను పరిశీలిస్తారు.

బంగ్లాదేశ్ అరికోర్ల బృందం కలకత్తా రాక

కలకత్తా, డిసెంబరు 1— మేజర్ జనరల్ కాజీ గోలామ్ దస్తగీర్ నాయకత్వాన నలుగురు సభ్యులతో కూడిన బంగ్లాదేశ్ అరికోర్ల బృందం నేడు ఢాకా నుంచి ఇక్కడికి చేరింది. రేపు ఇక్కడి ప్రాంతం కాపున్న రెండు రోజుల ఇరుదేశాల-బంగ్లాదేశ్ సరిహద్దు దర్శనాలలో ఈ బృందం వాళ్లొస్తుంది. భారత బృందానికి సరిహద్దు భద్రతా దళం అధికారిగా వున్న డైరెక్టర్-జనరల్ శ్రీ అశ్వినీకుమార్ నాయకత్వం వహిస్తారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సేథి న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ, డిసెంబరు 1— మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథి తరచుగా తనకంటూ వున్న వాయుదూతం ఇక్కడికి వచ్చారు. ఆయన ఇన్న పాయింట్రమెంటు తిరిగి ఇటోర్ వెళ్ళారు. ఆయన రాకకు కారణమేమిటో ఇంకా తెలియలేదు.

అరేబియా సముద్రంలో పట్టున్న పాకిస్తానీలు

అహమ్మదాబాద్, డిసెంబరు 1— ఇండియా సముద్రజలాల సమీపాన మరుసటి అయిదు కిలోమీటర్ల దూరంలో నడుస్తూన్న 245 తేదీన అరేబియా సాగరంలో ప్రయాణం చేస్తుంగా అదుపుకున్న పట్టుకున్న ఎనిమిదుగురు పాకిస్తానీలను కోస్టుగార్డ్ నిమిత్తం స్వస్థలానికి పంపివేశారు. వారిని పోర్బందర్‌లో పుంచారు. వారిని పయ్యాలో అరెస్టు చేసి పోర్బందర్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చారు. కాని కనుక్కు అధికారులు పూర్తి వివరాలు వెల్లడించ లేకపోయారు.

తమిళనాడులో శాంతిభద్రతలు

కేంద్రం ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబరు 1— అధికార కాంగ్రెసులో సంక్షోభాన్ని అరికట్టేందుకు తమిళనాడు సంస్థా కాంగ్రెసు వర్గంపై దౌర్జన్యం, పత్రికలను పాల్పడుతున్న డి. ఎం. కె అనుయాయులపై దర్యాప్తు శాంతిభద్రతలు యథేచ్ఛంగా విడిచిపెట్టడం గురించి కేంద్ర హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కొరినట్టు తెలుస్తున్నది.

శ్రీ రెడ్డి ఇటీవల ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాస్తూ, "శాంతి భద్రతలను సమర్థంగా నిర్వహించడంలో పోలీసులతో పాటు స్థానిక అధికారులు ఇష్టపడడం లేదని. దీనా జాతీయం చేస్తున్నారని ఉన్నట్టు సమాచారం"అట్లు ఆందోళన వ్యక్తీకరించారు.

చెరకుతోటల పెంపకానికి కొన్ని జాగ్రత్తలు

చెరకు పాగులో కార్బోలోటం పెట్టడం వ్యవసాయ రంగంలో ఒక ప్రధానమైన అంశం. ఎందుచేతనంటే, రైతులకు వ్యయపాయపు పెట్టుబడులు తగ్గుతాయి. ముఖ్యంగా భూమిని తయారు చేయడానికి, విత్తనాలకు అయ్యే ఖర్చులు అధికమవుతున్నవి. ఉక్కిరి ఫ్యాక్టరీ ప్రాంతాలలో ఆసువైన రకాలు తగు విస్తీర్ణంలో పాగు చేయడం ఒకటి రెండు రకాలవైపే ఆధారపడి వున్నవుడు, కార్బోలోటలు ముందుగా పర్యావరణపరిచి ఎక్కువ దగ్గర దిగుబడి నివ్వడం ముందుగా ఆ దిశానికి పనికివస్తుంది. అగా ముందుగా పర్యావరణానికి వచ్చే రకాలకు బదులు కార్బోలోటలు వినియోగపడుతాయి. అదుపైన నాణ్యత పద్ధతులు అవలంబిస్తూ కార్బోలోటం పెంపకం తగు జాగ్రత్తలతో చేస్తే, రైతులకు చాలా లాభదాయకం. ప్రస్తుతంలో చాలామంది కార్బోలోటం పెంపకంలో అశ్రద్ధ చూపుతారు. దీన్ని దూరాలోచనంగా పంచే పంటగ్రహించి తీసుకుంటారు. ఇది సరియైన అభిప్రాయం కాదు.

ప్రతిసంవత్సరం వేసిన మొక్కలోట కొట్టిన తరువాత మొదలనుంచి రెండవ సంవత్సరం పెంపకానికి చెందిన లోటను కార్బోలోటలో అంటారు. దీన్ని మొదటి కార్బోలోటగా అంటారు. మొదటి కార్బోలోటం నుంచి రెండవ కార్బోలోటం మూడు నాలుగు కార్బోలోటలు పెంచడం వల్ల, కార్బోలోటం సంఖ్య పెరిగిన కొలది దిగుబడి తగ్గుతుంది. దీనివల్ల ఉత్పత్తి తగ్గుతుంది. ఇదేవిధంగా ఒకటి లేక రెండు కార్బోలోటలన్నా ఎక్కువ పెంచడం కూడదు. తగు శ్రద్ధతో జాగ్రత్తగా సాగు చేస్తే, మొక్కలోటలలో సమానంగా చేసిన పనిని కార్బోలోటలనుంచి పొందవచ్చు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెరకు సాగు కిస్తీరంలో కార్బోలోటల పరిమాణం 50-60 శాతం వరకు వున్నది. అన్ని రాష్ట్రాలలోను, కరవు దేశాలలోను కార్బోలోటలు పెరగడం తగ్గుతున్నవి. కార్బోలోటలు దోపు, మెదెం, పుట్టు, పికలి, పరకడాలు, మొదళ్లతోటలను మన రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పికలి జరుగుతున్నవి. కార్బోలోటం పెంపకంలో రకాలలో జేడా వున్నది. కొన్ని కొయంబత్తూరు రకాలు మెక్కలు. లోటలకన్న కార్బోలోటలు ఎక్కువ దిగుబడి నిస్తుంది. కో 421 కార్బోలోట పెంపకం మొక్కలోట పెంపకం కన్న ఎక్కువ లాభదాయకం. కో 419 రకం కార్బోలోటగా పెంచినప్పటికీ, ఎక్కువ దిగుబడి నిస్తుంది. కో 997, కో 62175 రకాలు కూడా కార్బోలోటలుగా ఎక్కువ దిగుబడి నిస్తాయి. మొక్కలోటలను వేసినంత ఎరువు పరిమాణంలో కార్బోలోటలు వేస్తే, కార్బోలోట

శ్రీ గోనా రామారావు

దిగుబడి తగ్గుతుంది. మొక్కలోటలు వేసినంత పరిమాణంకన్న అధికంగా నత్రజని ఎరువు వేస్తే కార్బోలోట ఎక్కువ దిగుబడి నిస్తుంది. మొక్కలోటలు ప్రతివరిసుంది ఏకధాటిగా నరికినప్పుడు మంచి కార్బోలోటలు పుట్టుతాయి. చెరకు లోట నరకునప్పుడు మొట్ట కయిదుకు పనిలేకుండా భూమట్టానికి నరికినప్పుడు బలమైన పిలకలు భూమిలోపలుంచి పుట్టుతాయి. లోపలి తీసి లోపలి నాళ్ళలో చెరకు నాటితే పైర్లనుంచి పెంచిన కార్బోలోటలు ఎక్కువ దిగుబడి నిస్తాయి. వేయవలసిన నత్రజని ఎరువు రెండు సమభాగాలుగా చేసి, మొక్కలోట కొట్టినదెంబనే చెరకుచెదారాలను తీసివేసి భూమికి పైగావున్న చెరకు మొదలను మట్టానికి కొట్టివేసి మొదలను ఎక్కువగా తీసి, సగం నత్రజని ఎరువును వేసి, పట్టిలో కప్పి వెంటనే నీరు పెట్టాలి. మిగతా సగభాగం ఎరువు పైరు 45 రోజులు వరుసులో కార్బోలోటలు దోపు, మెదెం, పుట్టు, పికలి, పరకడాలు, మొద్దుతోటలను మన రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పికలి జరుగుతున్నవి. కార్బోలోటం పెంపకంలో రకాలలో జేడా వున్నది. కొన్ని కొయంబత్తూరు రకాలు మెక్కలు. లోటలకన్న కార్బోలోటలు ఎక్కువ దిగుబడి నిస్తాయి. కో 421 కార్బోలోట పెంపకం మొక్కలోట పెంపకం కన్న ఎక్కువ లాభదాయకం. కో 419 రకం కార్బోలోటగా పెంచినప్పటికీ, ఎక్కువ దిగుబడి నిస్తుంది. కో 997, కో 62175 రకాలు కూడా కార్బోలోటలుగా ఎక్కువ దిగుబడి నిస్తాయి. మొక్కలోటలను వేసినంత ఎరువు పరిమాణంలో కార్బోలోటలు వేస్తే, కార్బోలోట దిగుబడి తగ్గుతుంది. మొక్కలోటలు వేసినంత పరిమాణంకన్న అధికంగా నత్రజని ఎరువు వేస్తే కార్బోలోట ఎక్కువ దిగుబడి నిస్తుంది. మొక్కలోటలు పిందదగిరుంది ఏకధాటిగా నరికినప్పుడు మంచి కార్బోలోటలు పుట్టుతాయి. చెరకు లోట నరకునప్పుడు మొట్ట కయిదుకు పనిలేకుండా భూమట్టానికి నరికినప్పుడు బలమైన పిలకలు భూమిలోపలుంచి పుట్టుతాయి. లోపలి తీసి లోపలి నాళ్ళలో చెరకు నాటితే పైర్లనుంచి పెంచిన కార్బోలోటలు ఎక్కువ దిగుబడి నిస్తాయి. వేయవలసిన నత్రజని ఎరువు రెండు సమభాగాలుగా చేసి, మొక్కలోట కొట్టినదెంబనే చెరకుచెదారాలను తీసివేసి భూమికి పైగావున్న చెరకు మొదలను మట్టానికి కొట్టివేసి మొదలను ఎక్కువగా తీసి, సగం నత్రజని ఎరువును వేసి, పట్టిలో కప్పి వెంటనే నీరు పెట్టాలి. మిగతా సగభాగం ఎరువు పైరు 45 రోజులు వరుసులో గాని, తొలకలించగానే తొలివర్షాలకొరకైనా తప్పక వేయాలి.

పైరు 45 రోజులు దాటుతున్నప్పుడు వేయడం శ్రేష్ఠం. నత్రజని ఎరువు కార్బోలోటల దిగుబడి, రసనిష్పత్తి పెంపొందించింది, కాని, చక్కెర శాతం, తోటపై ఎరువుల ప్రభావం కనబడలేదు. పొటాష్ ఎరువులు, మొక్కలోట కార్బోలోటకన్న ఎక్కువగా వినియోగించుకొంటుంది. నత్రజని దిగుబడి పొందడానికి దున్న దిగుబడి నిస్తడానికి మొక్కలోట రెండు పోటల "నత్రజని"ని వినియోగించుకొనగా, కార్బోలోట రెండు స్థానాల పోటల నత్రజనిని వినియోగించుకుంటుంది.

మొక్క లోటకన్న కార్బోలోట పికలకు పైపైన పుట్టినట్లయితే కార్బోలోట వ్రేళ్ళు భూమిలో లోతుగా పోవుకొనవు. కార్బోలోటకు వ్రేళ్ళు ఇవ్వనిచో కలుపుల సంఖ్య తక్కువగాను, పర్యవసానం పుంటుంది. కార్బోలోటల వ్రేళ్ళు బాగా లోతుగా పోనందున, పైరు నీటి ఎద్దడికి తట్టుకోలేదు. మంచి దిగుబడి పొందడానికి కార్బోలోటల పికలకు భూమిలో పున్న క్రింద భాగం నుంచి పుట్టడానికి భూమి పైభాగంలో వున్న మోకాడుకు భూ మట్టానికి దుబ్బు పికలకుండా నరికివేయాలి. నత్రజని ఎరువును పేని దగ్గర దగ్గరగా వేసకలో పెడుకు నీరు పెట్టాలి. పాత వ్రేళ్ళుపోయి, క్రొత్త వ్రేళ్ళు తొడుగుటానికి ఎరువుల మధ్య బదులే కనబడగొట్టి మొక్కల మొదటిన ఎగదోయాలి. మొక్క లోటలకన్న కార్బోలోటలు ముందుగా పర్యావరణ పరిస్తాయి. మొక్క లోటల కన్న కార్బోలోటలు ఎక్కువగా పూస్తాయి. ఎక్కువగా నత్రజని మోతాదు వాడినప్పుడు పూత తగ్గుతుంది. కార్బోలోటలలో ఎక్కువగా కొరడా తగులు (స్మట్) చీడపురుగులు కనిపిస్తాయి.

బోటుమునిగి 18 మంది మరణం

రత్తిపె, డిసెంబరు 1— ఇక్కడకు సుమారు 180 కిలోమీటర్ల దూరంలో వున్న మందిసారీ జిల్లాలోని హింగోరియా గ్రామ సమీపంలో నదిలో పున్న ఆరిగిన బోటు ప్రమాదంలో పిల్లలు, స్త్రీలతో సహా 18 మంది మునిగిపోయినట్లు జిల్లా కలెక్టరు శ్రీ సరేష్ నరాన్ తెలియజేశారు.

వాడు బెర్కా గ్రామంలో తన బంధువు దినానికి హాజరుకావడానికి వంటలో నది దాటుతుండగా ఈ బోటు ప్రమాదం జరిగింది.

మృత దేహాలకోసం గాలింపు కొనసాగుతున్నది.



నిత్య జీవితావశ్యక వస్తువుల పంపిణీపై న్యూఢిల్లీలో జరిగిన ఒక సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తున్న కేంద్ర పరిశ్రమలు, సివిల్ సప్లయిల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్

బంగాళాఖాతంలో వాయుగుండం

మద్రాసుకు తూర్పుగా కేంద్రీకృతమైనట్టు వార్త

మద్రాసు, డిసెంబరు 1— బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం నేటి ఉదయం 8.30 గంటలకు మద్రాసుకు తూర్పుగా 670 కిలోమీటర్ల దూరాన కేంద్రీకృతమై వున్నట్టు వాతావరణ పరిశోధన కార్యాలయం ప్రకటించింది.

ఈ వాయుగుండం మరింతబలపడి వచ్చిన దిశగా పయనించే అవకాశాలు వున్నాయి.

రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు: శ్రీ హక్సార్ సంతృప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 1— రాష్ట్రంలో అమలు జరిగిన ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు సంతోషకరమైనవి. కార్యక్రమాల పర్యవేక్షణ, ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ శ్రీ పి. ఎన్. హక్సర్ సంతృప్తి ప్రకటించినట్టు తెలుస్తున్నది. కొందరు మంత్రులవారి సంక్షేమానికి, దుర్బల వర్గాల వారి స్థితిగతులను మెరుగుపరచడానికి ఉద్దేశించిన ఇతర కార్యక్రమాలు సాధించిన అభివృద్ధి పట్ల అయన సంతోషం ప్రకటించారని తెలుస్తున్నది.

శ్రీ హక్సర్ నేటి ఉదయం ఇక్కడ ముఖ్యమంత్రిని కలుసుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పత్రికలవారితో మాట్లాడుతూ, రాష్ట్ర వార్షిక ప్రణాళిక ప్రకారం జరిగిన కృషిని గురించి శ్రీ హక్సర్‌తో చర్చించడం జరిగిందని చెప్పారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గడిలో జరిగిన సమావేశంలో ప్రణాళిక ప్రకారం జరిగిన పనులను గురించిన సమీక్ష శ్రీ హక్సర్ సమక్షంలో జరిగింది. ఆ సమావేశానికి ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, వ్యవసాయ శాఖల కార్యదర్శులు కొందరు మంత్రులు తప్ప కార్యదర్శులు కూడా కార్యక్రమాలతో సంబంధంవున్న ఇతర శాఖల కార్యదర్శులు హాజరయారు.

రాష్ట్రంలో పట్టే సంవత్సరం అమలు జరగవలసిన వార్షిక ప్రణాళిక గురించి ప్లానింగ్ కమిషన్‌తో చర్చలు జరపడానికి జనవరి 17 వ తేదీన ఢిల్లీ వెడతా నని వార్తా పత్రికలవారికి ముఖ్యమంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి ఉన్నత స్థాయిలో చర్చలు జరపడానికి కావలసిన రంగం సిద్ధంచేసే ప్రాథమిక సంప్రతింపులు ప్లానింగ్ కమిషన్ అధికారులతో జరగడానికి అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ అధికారుల బృందం ఢిల్లీ వెడుతుంది.

రాష్ట్రంలోని బొగ్గుగనులపద్ధతి హువర్ తర్మల్ పవర్ ప్లాంట్సును నెలకొల్పవలసిన అవసరాలను ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌కు నచ్చచెప్పడానికి కూడా యత్నించానని కూడా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పత్రికలవారికి చెప్పారు.

రాష్ట్ర వార్షిక ప్రణాళిక అమలు తీరు గురించి సమీక్ష జరిగిన సందర్భంగా, ప్రణాళిక అమలులోని ప్రధానాంశాలకు అధిక ప్రాముఖ్యం ఇచ్చారు.

లోకసభలో కొత్త ప్రాంతాలలో నూనెగింజలు పండించే కృషి

హైదరాబాద్, డిసెంబరు 1— అయిదవ ప్రణాళిక కాలంలో దేశంలో 125 లక్షల ఉన్నత నూనెగింజలు పండించాలని నిర్ణయించిన లక్ష్యాన్ని సాధించడానికి (టైర్ కెర్నేడ్ ఆఫ్ అయిల్ సీడ్ డెవలప్‌మెంట్) నూనెగింజల అభివృద్ధి డైరెక్టరేట్ త్రిముఖ కార్యక్రమం చేపట్టిందని అ డైరెక్టరేట్ అధికారి (డైరెక్టరు) శ్రీ హరీష్ నేడు చెప్పారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ వాటా 20 లక్షల టన్నులు.

ఆ సెంట్రల్ డైరెక్టరేట్ హైదరాబాద్‌లో వున్నది. శ్రీ హరీష్ నేడు చెప్పిన దాన్నిబట్టి ఈ కార్యక్రమం లక్ష్యాలు ఇవి: సాగులో ఒక హెక్టారుకు ఇరవై కంటా నూనెగింజలు పండించేట్టుచేయడం, నూనె గింజలు పండించే విస్తీర్ణాన్ని ఇరవైకంటా చేయడం. మామూలుగా ఎండించే నూనెగింజలకు రోటు పద్ధతులు, సీయూడీసీల పంటి వాటిని పండించేటట్టు చేయడం.

కర్షక పత్రిక ఒక దానిలో శ్రీ నేడు ప్రచురించిన వ్యాసంలో దేశంలో మొత్తం 160 లక్షల హెక్టార్లలో నూనెగింజలు పండిస్తున్నారు. అనగా మొత్తం సాగులో వున్న భూములలో పది శాతంలో నూనెగింజలు పండిస్తున్నారు వీటిని అధికంగా పండించే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. అముదం గింజలు, వెరుసెనగ, సన్‌ఫ్లవర్, సోయాబీన్ పంటలను పండించడంలో

(మిగతా 6వ కాలంలో)

సింగరేణి గనుల పేస్తరణకు ధనం మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిసెంబరు 1— అదనంగా అయిదు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి పెంచడానికి వీలుగా గోదావరి లోయలో ఇంకా రెండు బొగ్గు గనులు తవ్వడానికి సింగరేణి బొగ్గు గనులకు కేంద్ర ప్రభుత్వం 5.40 కోట్ల రూపాయలు మంజూరు చేసింది.

(4వ కాలం తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన స్థానం.

కేంద్ర ప్రభుత్వం అమలు జరిపిన మూడు ఎత్తుల ప్రకారం, నూనెగింజలను అధికోత్పత్తికంగా పండించడానికి ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యానాలలో 26 జిల్లాలను ఎంపికచేసినట్లు తెలిపారు శ్రీ నేడు వివరించారు.

నూనె గింజలను అధికంగా కొత్తగా సాగులోకి వచ్చిన ప్రాంతాలలో పండించే ఉద్దేశంతో పథకం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాంతాలలోను, కర్నాటకలోని తుంగభద్ర ప్రాజెక్టు, వీటి ప్రాజెక్టులు, తమిళనాడు ప్రాజెక్టుల ప్రాంతాలలో సుమారు పెట్టుబడులతో నూనెగింజలు పండిస్తారని అన్నారు అధికారి అయిన శ్రీ నేడు వివరించారు.

దుక్కి ఆంధ్రప్రదేశ్‌లోనే అదనంగా 5.03 లక్షల టన్నుల నూనెగింజలు పండుతాయని అంచనా.

జనవాక్యం

సిటీబస్సులపట్ల శ్రద్ధ

సిటీబస్సులపట్ల ప్రయాణికులకు నిలకడగా క్రమశిక్షణలో బస్సుక్యూలు అన్నది ఇప్పటికంటే అత్యవసరమైనట్టు కనుపిస్తున్నది. ఇటీవలి కొన్ని సంఘటనలు ఇందుకు ఉదాహరణలు. దా దాపు 10 రోజుల్లో ఎందరు ప్రేక్షకులో బస్సులు నడుస్తూ పలువురి ప్రాణాలు అపహరించడం ఈ బస్సులను విచక్షణగా వినియోగించడం కొంటున్న కూడా స్థైర్య కల బస్సులలోకి ఎక్కడం అన్నవి జరిగినట్లుగా వినబడుతున్నాయి. కాని ఇలాంటి ప్రమాదాలు అనేకం జరగకుండా నివారించడానికి తగిన క్రమశిక్షణను చెప్పేస్తున్నందుకు సేవలుగా తయారు మన్న అనుమతుల్లో సైడ్ పట్టి అయిన ఎక్కించడం కొంతకాలంపాటు ఆపివేయడం అవసరం అనిపిస్తున్నది. ఇందుకు పూనుకుంటారని ఆశిస్తున్నాను.

సి. వి. రామశాస్త్రి,
పటమట, విజయవాడ-6

ధాన్యం కొనుగోలు

రైతులపట్ల ధాన్యాన్ని ప్రభుత్వంవారు కొనుగోలు చేసేటప్పుడు తక్కువ రేటుకు మిల్లర్లు అమ్మగలుగుతున్నారు. కొంతమంది తమకు అవసరం లేకపోయినా దాచుకున్నారు.

ఎరిగోలు, పట్టిపేరలు మొదలయిన వ్యవసాయ పనులకు డబ్బు అవసరమై ప్రతి రైతు కొంత ధాన్యాన్ని అయినా పదిగా పడుచెందని అమ్మవలసిన అవసరం వున్నది.

ప్రభుత్వంవారు ఏదో పి. ఎ. ద్వారా అయిన వెంటనే ధాన్యాన్ని కొనే ఏర్పాట్లు చేసి రైతులు అనుకోవలసినదిగా కోరుతున్నాను.

పర్వతనేని వెంకటేశ్వరరావు,
ప్రధాన కార్యదర్శి, కృషికార్మిక రైతు సమాఖ్య సమితి

పర్వతాల-పుష్కరగూడెం రోడ్డు

ఎన్ని సంవత్సరాలు గడుస్తున్నా, ఎంత అభివృద్ధి పాధిస్తున్నా కొత్తగూడెంవంటి దుర్భరపరిస్థితులు నడుస్తున్నాయి. పర్వతాల-పుష్కరగూడెం రోడ్డు పాడై పోయి పోయి పోయి

కిరోసిన్, హైస్పీడ్ డీసెల్, ఫర్నెస్ ఆయిల్, వంటగ్యాస్ ధరల హెచ్చింపు

న్యూఢిల్లీ నవంబర్ 30— కిరోసిన్, వంట గ్యాస్, హైస్పీడ్‌డీసెల్ ఆయిల్, ఫర్నెస్ ఆయిల్ మొదలుగా గల పెట్రోలియం ఉత్పత్తుల ధరలను సోమవారం నుంచి పెంచుతున్నట్టు నేటిరాత్రి ప్రభుత్వం ప్రకటించింది.

కిరోసిన్, హైస్పీడ్ డీసెల్ ఆయిల్, ఫర్నెస్ ఆయిల్ ధర లీటర్‌కు 12 పైసల వంతున, 15 కేజీల సిలెండర్ ధర 2.50 రూపాయలవంతున పెరుగుతాయి.

స్థానిక ఎంపాలు ఈ పెచ్చించిన ధరలకు అదనంగా ఉంటాయి.

మిగిలిన పెట్రోలియం ఉత్పత్తుల ధరలలో మార్పులేదు.

ఈనెల (అక్టోబర్) 1వ తేదీనుంచి బ్యారల్‌కు ఒక డాలరు వంతున హెచ్చు ధరకు క్రూడ్ దిగుమతి చేసుకొంటున్న కంపెనీలు అదనపు బడ్జు భరించవలసి వస్తున్న దృష్ట్యా ప్రభుత్వం ఈ చర్యకు గైకొన్నట్లు పెట్రోలియం, రసాయనిక పరిశ్రమల మంత్రిత్వశాఖ ప్రకటించింది.

పెట్రోలియం ఉత్పత్తుల పంపిణీ ఏర్పాట్లను అభివృద్ధి పరచవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం అదేశించింది. రవాణాఖర్చులు, స్థానిక పన్నులను పరిదిద్దాలని, చిల్లర వర్తకులకు అనుమతించే లాభాలను తగ్గించాలని కేంద్రం ఆదేశించింది.

పోలీసుల సహాయంతో జరిగిన వర్ణాంతర వివాహం

కొడుంబత్తూరు, నవంబరు 30— వర్ణాంతర వివాహం చేసుకొనదలచిన గారడ ప్రేమికుల వివాహానికి వారి తల్లిదండ్రులు సమ్మతించని కారణాన, వారు పోలీసుల రక్షణను కోరారు. పోలీసుల సహాయంతోవారు పోలీసు స్టేషన్‌లో నిన్న వివాహం చేసుకున్నారు.

వరుని వయస్సు 25సంవత్సరాలు. వృత్తిరీత్యా పెంపకం. అతనిది స్వాంతపురం. వధువు వయస్సు 19 సంవత్సరాలు. పెద్యూట్ తరగతులకు చెందిన బాలిక అమె. ఇక్కడికి చేరువలోని ఈడియా ముత్తూరులో ఒక సంవత్సరం వారు ఎరస్పరం ప్రేమించుకున్నారు.

కాని వారి వివాహానికి అది వర్ణాంతర వివాహం అయిన కారణాన— వారి తల్లి దండ్రులు సమ్మతించలేదు.

నిన్న ఉదయం ఆ ప్రేమికులు ఇద్దరూ ఇక్కడి పోలీసు స్టేషన్‌కు వచ్చి, తమ వివాహ విషయంలో సహాయపడవలసిందిగా కోరారు.

వారి తల్లిదండ్రులను పిలుచుకు రమ్మనమని పోలీసులను అధికారులు పంపించారు. వారు వచ్చి, తమబిడ్డల పట్టుదలను చూచి, వారి వివాహానికి అంగీకరించారు. వరూవధులు పూలదండలు మార్చుకున్నారు. ఆ తర్వాత వధువు మెడలో వరుడు తాళికట్టాడు. ఇదంతా పోలీసు అధికారుల సమక్షంలో జరిగింది.

అవిధంగా వివాహితులయిన ఆ దంపతులు చేరువలోని వివాహాల నిమిత్తం కార్యాలయానికి వెళ్ళారు

కేంద్రంలో చేరిన కొత్త మంత్రుల పరిచయాలు

న్యూఢిల్లీ, నవంబరు 30— కేంద్ర ప్రభుత్వంలో పోర్టుఫోలియో లేకుండా మంత్రిగా నియమితులై నశ్రీ బన్సీలాల్ ఇప్పటివరకు హర్యానా ముఖ్యమంత్రిగా వున్నారు. ముఖ్యమంత్రిగా హర్యానా రాష్ట్రం ఆర్థిక, సాంఘిక రంగాలలో సాధించిన విజయాలకు ఈయన ప్రధాన కారకుడు.

51 ఏళ్ళ వయస్సుగల శ్రీ బన్సీలాల్ న్యాయశాస్త్రంలో పట్టభద్రుడు. 1968 లో అయన ముఖ్యమంత్రి అయ్యాడు.

శ్రీ హెచ్.కె.ఎల్. భగత్

ఢిల్లీ పి సి సి. అధ్యక్షుడు శ్రీ హెచ్. కె.ఎల్. భగత్ న్యాయవాదిగా, పార్లమెంటేరియన్‌గా. పరిపాలనాదక్షునిగా ప్రముఖుడు. ఆయన పశ్చిమ పాకిస్తాన్‌లోని హరప్పాలో జన్మించాడు. వయస్సు 52 సంవత్సరాలు.

ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్‌గాకూడా అయన పని చేశాడు.

శ్రీ విరర్ నరహర్ గాడ్గిల్

శ్రీ విరర్ నరహర్ గాడ్గిల్ మహారాష్ట్రనుంచి రాజ్యసభసభ్యుడు, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి.

శ్రీ గాడ్గిల్ లండన్ స్కూల్‌అఫ్ ఎకనామిక్స్‌లో విద్యాభ్యాసంచేశారు. ఆ తర్వాత లండన్‌లోనే న్యాయశాస్త్రం చదివారు.

రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 30— నేటి సాయంత్రం మల్లేపల్లి సమీపంలో విజయనగర్ కాలనీలో జరిగిన రోడ్ ప్రమాదంలో ఒక బాలిక దుర్మరణంపాలయింది.

అన్న, చెల్లెలు సైకిల్‌మీద వస్తుండగా అన్న కాలిజారి పడిపోయాడట. సైకిల్‌పైవుండే, క్రిందపడిన దెబ్బలను తీసుకునేందుకు అన్న ప్రయత్నించాడట.

ఆ ప్రయత్నంలో సైకిల్ వెనుక క్యారేజ్‌పైకూర్చున్న చెల్లెలు రోడ్‌పైపుకు పడిపోగా, వెనుక నుంచి వస్తున్న లారీ ఆమె మీదుగా దూసుకు పోయింది.

ఈ సంఘటన కేవలం కొద్దిసెకన్లలో జరిగిపోయింది.

మదాసులో వర్షాలవల్ల 33 వేల గుడిసెలు ధ్వంసం

మద్రాసు, నవంబరు 30— మద్రాసులో ఇటీవలి వర్షాలవల్ల 33 వేల గుడిసెలు, అందులో 13 వంతూర్లలో ధ్వంసమైనాయని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఒక ప్రకటనలో తెలిపారు.

కేంద్ర మంత్రివర్గం నుంచి రాజీనామా చేసిన పునరావాసశాఖ స్టేట్‌మంత్రి శ్రీ భాడిల్కార్

కేంద్ర మంత్రివర్గం నుంచి రాజీనామా చేసిన పెట్రోలియం, రసాయనాలశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్

తమిళనాడు సంస్థా కాంగ్రెస్ రాష్ట్రశాఖ రద్దు

న్యూఢిల్లీ: డిసెంబర్ 1— సంస్థా కాంగ్రెస్ ఏ ఐ సి సి. నిన్న తమ సంస్థా తమిళనాడు శాఖను రద్దుచేసి దానిస్థానే శ్రీ పి రామచంద్రన్ అధ్యక్షునిగా రాష్ట్రాలక కమిటీని నియమించింది.

అదుగుచు కార్యదర్శులనుకూడా నియమించినట్టు ఎ. ఐ. సి. సి ప్రకటన చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

సమయానుకూలంగా పర్కింగ్ కమిటీ మార్చేందుకు, పార్టీలో సమైక్యత, సంస్థ గౌరవ పరిరక్షణకు సస్పెండ్ కమిటీలు నియమించే అధికారాన్ని ఏ ఐ. సి. సి. శ్రీ రామచంద్రన్‌కు అప్పగించింది.

ఖమ్మంజిల్లాలో యూకలిప్టస్ తోటల పెంపకం

అటవీసంపద అభివృద్ధి మండలి అధికారి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, డిసెంబరు 1— ఆంధ్రప్రదేశ్ అటవీ సంపద అభివృద్ధి మండలి మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎ. లక్ష్మీపతిరావు నేటి పనియం ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కొయ్య అధారంగా సామాన్లు తయారుచేసే పరిశ్రమల అవసరాలకు పరిపాటి కొయ్యను సరఫరా చేయడానికి రాబోయే పది సంవత్సరాలలో ఒక్క ఖమ్మం జిల్లాలో నే 30 వేల ఎకరాలలో యూకలిప్టస్ మొక్కలు, 25 వేల ఎకరాలలో చెదురు మొక్కలు నాటాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ ఇందుకు 15 కోట్ల రూపాయలు కేటాయించారని అందులో 12 కోట్లు వ్యవసాయ ఆర్థిక సహాయ మండలిద్వారా బ్యాంకులు ఇవ్వనున్నాయని మిగతా మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పెట్టుబడిగా ఇస్తాయని ఆయన వివరించాడు.

భద్రాచలం పేపర్ మిల్లు ఒక్కటే రోజూ 150 టన్నుల చెదురును ఉపయోగిస్తుందని, దీనికి తోడు, సింగరేణి కాలరీస్‌లో ఉత్పత్తి అవుతున్న 1985 నాటికి రెట్టింపు పెంచాలని నిర్ణయించారు కనుక ఆ గనులు సాలుకు 50 వేల పనిపుట్టగుండ కలపను ఉపయోగిస్తాయని ఆయన వివరించాడు.

వరంగల్ జిల్లాలోని ఏటూరునగరంలో పెంకొప్పాలని సంకల్పించిన రేయన్‌గ్రేడ్ పల్పు ఫ్యాక్టరీ సాలుకు 25 వేల టన్నుల పిప్పిని ఉపయోగిస్తుంది.

శ్రీ లక్ష్మీపతిరావుపెట అధనపు కన్సర్వేటివ్ శ్రీ టి. సి. కేశవరావు కూడా ఇక్కడికి వచ్చారు ఆయన ప్రసంగిస్తూ, ఖమ్మం జిల్లా మొత్తం వైశాల్యంలో 60 శాతం అడవులు కొనసాగడంవల్ల, ఈజిల్లాలో అటవీ సంపద రాష్ట్రం అంతటిలోను అధికారికంగా లభించే వనరుల్లోనూ కొనవి చెప్పారు

నల్లగొండ జిల్లాలో 4 వేల ఇళ్లస్థలాల పట్టాల పంపిణీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నల్లగొండ డిసెంబరు 1— నందయరీరాడ్ సంస్థల రజతోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 6 322 మంది దామిచెర్ల పేరలను స్వగ్రామాలు మాములు పంచిపెట్టారు. నాలుగు వేల ఇళ్ళ స్థలాల పట్టాలు కూడా పంపిణీ చేశారు.

నల్లగొండ జిల్లాలో ఈ ఉత్సవాలు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి నేతృత్వంలో జరిగాయి.

ఈ జిల్లాలోని చెడకలపిన దాదాదారి కంగోవం పిగిగా రెండుహాస్టళ్ళను పంగతు రిలోను, నల్లగొండలోను ప్రారంభించారు. దుంగరి హాస్టల్ సదాబుర కోసం, నల్లగొండ హాస్టల్‌సు దాలికల కోసం ప్రత్యేకించారు.

ఈ సందర్భంగా 41 వేల రూపాయల ఖర్చుతో మోతుకూడలో నిర్మించిన హాస్టల్‌ను కూడా ప్రారంభోత్సవం జరిగింది.

రెండున్నర లక్షల రూపాయలు విలువ చేసే 10 త్రిచక్ర వాహనాల కార్యక్రమాలను మంత్రి భట్టం ప్రారంభించారు.

జిల్లా స్థాయిలో గిరిజన యువకుల ఏర్పాటుచేసిన పోటీలలో ఐదు తాలూకాలకు చెందిన 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

నల్గొండ కాలేజీలో ప్రధాని జన్మదినోత్సవం

నల్లగొండ, డిసెంబరు 1— ప్రధాని ఇందిరా గాంధీ జన్మదినోత్సవం, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంలో నల్లగొండ ప్రభుత్వ దాదర కాలేజీలో పెద్దఎత్తు కార్యక్రమాలను ఏర్పాటుచేశారు.

19 వ తేదీన కాలేజీలో పుస్తక ప్రదర్శనకు జిల్లా విద్యాధికారి కొరి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పిలా ప్రారంభోత్సవం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీ డి. రంగయ్య స్వాగతం చెప్పారు.

20 వ తేదీన కాలేజి ఆవరణలో ఒక సభ జరిగింది. సభకు ఉస్మానియా యూనివర్సిటీ రైత్రరీ సైన్సు రెక్చరర్ శ్రీ ఎం పి. వేణుగోపాల్ ప్రధాన అతిథిగా హాజరైనారు.

వరద బాధితులకు నంద్యాల విద్యార్థుల సహాయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, డిసెంబరు 1— బీహార్, ఒరిస్సా వరద బాధితులకు నంద్యాల ప్రాంత రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా స్థానిక విద్యా సంస్థల విద్యార్థులు 1208 రూపాయల విరాళం అందించారు.

మునిసిపల్ హైస్కూలు 516, పాలిటెక్నిక్ కాలేజి 250, గవర్నమెంటు గర్ల్స్ హైస్కూలు 145-25, మెరీ వతీయా హైస్కూలు 136-40, జోసెఫ్ కాన్వెంట్ స్కూలు 101, మానేపల్లి హైస్కూలు 60, నంద్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ 1116, ఐ.ఏ.ఎస్.టి డి. 150 రూపాయలు విరాళాలు ఇచ్చారు.

నంద్యాలలో సంగీత విద్వాంసులకు సన్మానం

నంద్యాల, డిసెంబరు 1— స్థానిక శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు స్మారక సంగీత సంస్థ 12 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ సంగీత విద్వాంసులు ఎద్దు శ్రీ దాక్షర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణకు ఇక్కడ సన్మానం జరిగింది.

వాయులీన విద్వాంసులు మద్దూరి చిన్నపయ్య, వాద్య స్వర విద్వాంసులు శ్రీ మల్లాంపాటి నటేశం హార్మోనిస్టు బాబా సన్మానం జరిగింది. రాష్ట్ర దేవదాయ మంత్రి అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య విద్వాంసులకు జ్ఞాపికలు, శాలువాలతో సత్కరించారు.

సంస్థ అధ్యక్షులు శ్రీ రామమోహన్ కృష్ణ గానసభ జరిగింది. శ్రీమతి చూడామణి బృందం సమర్పణ చేశారు.

విజయనగరంలో ప్రముఖ పర్తుని మరణం

విజయనగరం, డిసెంబరు 1— స్థానిక ప్రముఖ పర్తుని శ్రీ శేషం వెడితల్లి నవంబరు 28న ఇక్కడ హృద్రోగంతో మరణించారు

అయనకు నల్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. శ్రీ జి రామలింగం అధ్యక్షతన వాణిజ్య మండలి సమావేశమై సంతాపం ప్రకటించింది.

జూనియర్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ఆంధ్రప్రదేశ్ కైవసం

బాలికల విభాగంలో పశ్చిమబెంగాల్ గెలుపు

("ఆంధ్రజ్యో" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 30— వేలాది ప్రజల హర్షధ్వానాల మధ్య జాతీయ జూనియర్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌ను ఆంధ్రప్రదేశ్ నేడు విజయవాడ రెండవసంవత్సరం గెలుచుకున్నది. నేటి సాయంత్రం హోరాహోరీగా గంటన్నరకు పైగా జరిగిన ఉద్వేగపూరితమైన అటలో తమిళనాడును 12-15, 11-8; 11-15; 15-8; 15-7 స్కోర్లలో ఓడించింది

బాలికల విభాగంలో ఎర్రపు బెంగాల్ జట్టు ఆంధ్రప్రదేశ్‌పై 8-15, 17-15; 15-6; 15-12 లో గెలుపొంది ఛాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకున్నది. క్రితం సంవత్సరంవరకు ఈ సంవత్సరం కూడా ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానాన్ని పొందింది.

అందరూ ఆశించిన విధంగానే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు జట్టులమధ్య ఛాంపియన్‌షిప్ కోసం తీవ్రమైన పోటీ జరిగింది. ప్రతి పాయింటు కోసం రెండు జట్టులు తమ శక్తియుక్తులన్ని ధారపోసి పెనుగులాడాయి. మొదటి గేమ్‌లో మొట్టమొదటనే తమిళనాడు లీడ్‌లోకి వెళ్ళిపోయింది. తమిళనాడు స్కోరు 14 వుండగా ఆంధ్రస్కోరు 4 వుంది. కాని ఆంధ్ర బాలురు అద్భుతంగా ప్రతిఘటన చూపి ఏకబిగిన స్కోరు 12 కు తీసుకు వెళ్ళారు కాని ఒక్క పాయింటును తమిళనాడు చివరి సమయంలో పొందించి గేము 15-12లో గెలుచుకున్నది.

రెండవ గేమును ఆంధ్ర 15-8 లో గెలుచుకున్నది. గేము చివరిలో తమిళనాడు గొప్పగా ఎదురుదెబ్బ తీయాలని ప్రయత్నించింది కాని ఆంధ్ర అఫెన్స్ అట నగ్గింది. మూడవగేమును తమిళనాడు 15-11లో గెలుచుకున్నది నాలుగవగేమ్ ఉద్రేకమైన ఉద్వేగంతో అవ కిరంగా సాగింది. ఆంధ్రజట్టు అఫెన్స్ దాడులు దేంలంతో తమిళనాడు డిఫెన్స్ ఎదు చేయలేక ఆంధ్ర నాలుగవగేమును 15-11లో గెలుచుకున్నది.

ఛాంపియన్‌షిప్ విజేతలు ఎవరో నిర్ణయించే చివరిది, అయిదవది అయిన గేమ్‌లో ఆంధ్రప్రదేశ్ మొదటినుంచి ఆధిక్యతపొందింది తమిళనాడు జట్టు ఆంధ్ర స్థోరును అందుకోలేకపోయాడు ఆంధ్ర 15-8స్కోరుదగ్గర అయిదవగేమును గెలుచుకుని ఛాంపియన్‌షిప్‌ను నాదించి, గ్యాలరీలోని వేలాది ప్రజలు హర్షాతిరేకంతో అందచేసిన అభినందనలు అందుకుంది.

వేగంతో అఫెన్సు, డిఫెన్సు సమపాళ్ళలోవున్న తమిళనాడు టీమును పరాజితులను చేయడంలో ఆంధ్ర జట్టులోని బసిత్, వేణు ప్రముఖపాత్ర వహించారు. పిడిపోయినప్పటికీ తమిళనాడు టీము ప్రేక్షకుల ప్రశంసలకు పాత్రమైంది.

రాగా, ఆంధ్రప్రదేశ్ బాలికల అట అభిమానులకు విశాల కలిగించింది. నిన్నటివరకు ఎంతో ప్రతిభ కనబరచిన ఆంధ్ర బాలికల పశ్చిమ బెంగాల్ జట్టు ముందు వీగిపోయారు. సర్వీసు పొరపాట్లేకాక, ఆంధ్రజట్టులోని బలహీనతలు ఎత్తిపు బెంగాల్ బాలికలు చక్కగా వినియోగించుకుని విజయం పొందిందా.

అనంతరం రోడ్లు, భవనాలశాఖ మంత్రి శ్రీ దేవనమోలు వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సభలో విజేతలకు నగదు బహుమతులు కృష్ణాజిల్లా కలెక్టరు సలీమణి శ్రీమతి పద్మజా సంతానం బహుమతులు, వ్యక్తిగత పతకాలను అందజేశారు. మూడవస్థానం పొందిన బీహారు బాలుర జట్టుకు, ఢిల్లీ బాలికల జట్టుకుకూడా పతకాలను అమె అందజేశారు.

రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ వై. వి. కృష్ణారావు నాయుడును, విజయవాడలో వాలీబాల్ అభివృద్ధికి విశేషకృషి చేస్తున్న "దాదా"ను, వాలీబాల్ అట అభివృద్ధికి కృషి చేస్తున్న యూనిఫాన్సు మంత్రి శ్రీ వెంకట్రావు సభలో గౌరవించారు.

బాలుర, బాలికల విభాగాలలో విన్నర్స్, రన్నర్సుల నుంచి ఎన్నిక చేసిన నలుగురికి ఒక్కొక్కరికి 50 రూపాయలు వంతున మంత్రి వ్యక్తిగతంగా నగదు బహుమతులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్ళిన బసిత్ బెస్ట్ స్మాషర్‌గా నగదు బహుమతితోపాటు మరి పెక్కు బహుమతులు అందుకున్నారు.

వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీవారు ఎనిమిదిమంది ఉత్తమ క్రీడాకారులకు, క్రమశిక్షణ కనబరచిన తమిళనాడు జట్టుకు, అస్సాం బాలికల టీములకు బహుమతులు అందజేశారు. ఇండియన్ టుబాకో కంపెనీ కూడా ఉత్తమ క్రీడాకారులకు బహుమతులు యిచ్చింది.

తొలుత కలెక్టరు, అర్రేంజింగ్ కమిటీ చైర్మన్ శ్రీ ఎస్. వంకటనం స్వాగతం పలికారు. మునిసిపల్ స్పెషల్ అఫీసరు శ్రీ టి పి రావు మునిసిపల్ లక్ష్యాన్ని శ్రీ జి. టి. దాట వందన సమర్పణ చేశారు.

నేటి సాయంత్రం ఫైనల్ పోటీ చూడడానికి విపరీతంగా జనంరావడంతో టికెట్లుపున్నవారు, విరాళాలు యిచ్చిన వారికి కూడా చోటులేకపోయింది కలెక్టరు, మునిసిపల్ స్పెషల్ అఫీసరు స్వయంగా జరుగుదరుపెళ్ళి ఎలువురిని లోపలకు తీసుకురావడం కనిపించింది.

నాలుగురోజులపాటు దాదాపు 14 రాష్ట్రాలకు చెందిన 21 టీములు ఉత్సాహంతో పాల్గొని, విజయవాడ ఎనిమిదికి వంటగా కనను చేహర్చిన పోటీలు క్రీడాకారుల సాంస్కృతిక కార్యక్రమాలతో నేడు ముగిశాయి

శ్రీలంక రెండవఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 185 పరుగులు

కొలంబో, నవంబరు 30— న్యూజిలాండ్ మధ్య ఇక్కడ జరుగుతున్న టెస్టు మ్యాచులో శ్రీలంక రెండవ ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 185 పరుగులు చేసింది. ఆట ఇంకా ముగియక ముందే వర్షం వస్తుంది. శ్రీ లంకకు ఇప్పటికే 151 పరుగుల ఆధిక్యతవున్నది రెండు జట్లూ ఇంకా ఆడవలసి వున్నాయి.

నెల్లూరులో తంతి — తపాలా వారోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, డిసెంబరు 1— తంతి తపాలా వారోత్సవాల ముగింపు సందర్భంలో నెల్లూరు హెడ్ పోస్టాఫీసులో సభ జరిగింది. నెల్లూరు పోస్టాఫీసుల సూపరింటెండెంటు శ్రీ వి అర్. తిలవతి రావు స్వాగతం చెప్పారు.

ఈ కింద వారికి మెరిట్ సర్టిఫికెట్లు బహూకరించారు : ఉత్తమ ఎల్లిక్ రిలేషన్స్ ఇన్ స్పెక్టర్ : శ్రీ ఎస్ పి సుబ్రహ్మణ్యం (నెల్లూరు హెడ్ పోస్టాఫీసు). ఉత్తమ పోస్టుమాస్టర్: కె కృష్ణయ్య (నెడ్ పోస్టుమాస్టర్, శ్రీహరికోట రేంజి) ఉత్తమ క్లర్కు: శ్రీ వి శ్రీనివాసులు (చిత్రగుంట). ఉత్తమ పోస్టుమాన్: శ్రీ డి వీరాస్వామి (కోట).

వీరికి శ్రీ టి. రాజగోపాలరెడ్డి సర్టిఫికెట్లు అందజేశారు. హెడ్ పోస్టుమాస్టర్ శ్రీ ఇ. పోలారెడ్డి వందన సమర్పణ చేశారు.

తూర్పుగోదావరిలో చిన్న రైతులఅభివృద్ధిసంస్థఏర్పాటు

—4 కోట్లతో 6 మెట్ట సమితులకు వర్తింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 1— తూర్పు గోదావరి జిల్లాలో మెట్ట ప్రాంతాలైన రాజానగరం, తుని, రంగంపేట, పెద్దాపురం, పిఠాపురం, కాజులూరు సమితులలోని 50 వేలమంది చిన్న, మధ్య తరగతుల సంక్షేమానికి వ్యవసాయాభివృద్ధికి ఇబ్బందిపడే చిన్న రైతుల అభివృద్ధి సంస్థను (స్మాల్ ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఏజన్సీ) జిల్లా అధికారులు రూపొందించారు.

ఈ అధికంలో భూమిని చదును చేయడం, భూసార పరీక్షలను జరపడం, కాపులు, గొట్టపుదావులను త్రవ్వించడం, సంపులు పెట్టిన పరపాటిచేయడంవంటి చిన్న తరహా నేద్యపునీటి పనులనిచ్చే కార్యక్రమాలు, అధిక దిగుబడి వంగడాలు పశోత్పత్తిని అధికం చేయడం, కూరగాయలు, పాడ్రం ఉత్పత్తి పెంచడం మొదలైనవి చేపట్టాయి వ్యవసాయ రంగంలో నేద్యపు నీరు ద్వారా, వర్షాధారంలోను వివిధ కార్యక్రమాలను ఇందులో చేర్చారు.

ఈ సంస్థ ముఖ్యలక్ష్యం చిన్న, మధ్య తరహా రైతులకు, వ్యవసాయ కూలీలకు సహకారం, వాణిజ్య ద్యాంపుల ద్వారా పరపతి సౌకర్యాన్ని కల్పించడం. వారికి ఇచ్చిన ఋణాలు సద్వినియోగం అవుతున్నాయా లేదా తరచు పరిశీలన జరపడం తద్వారా బలహీనవర్గాలకు చెందిన రైతులమీద ఋణభారం పడకుండా, పరగకుండా చూస్తాయి.

విస్తృత రైతుల అభివృద్ధి సంస్థ ద్వారా తూర్పు గోదావరిలో ఈ పథకాన్ని 1976-76లో అమలుజరుపుతారు.

దీన్ని అయిదేండ్లలో విస్తృత, మధ్య తరహా రైతులకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిమిత్తం 20 శాతంమంది 50 శాతం మంది వ్యయప్రాయపాటి 50 లక్షల రూపాయలు కేటాయించారు. దీన్ని అమలుపరచు మొత్తం కార్యక్రమాలకు 4 కోట్ల రూపాయలు అవుతుంది.

ఎన్నికచేసిన ఈ లక్ష్య సమీపంలో 560 మంది చిన్న, మధ్యతరహా రైతులు చిన్నతరహా రైతు అభివృద్ధి సంస్థ 12 లక్షల 50 వేల రూపాయలు పెట్టి చేసే చిన్నతరహా నేద్యపునీటి పనులను కల్పించుకోవడానికి నిర్ణయం చేయడం జరుగుతుంది.

ఈ పథకం పిఠాపురంలోని ఎలుపురి రెండు మూడు గ్రామాల ద్వారా ఇప్పటికే 18 రైతులు మంజూరు చేయనున్నారు.

ఈ సంస్థ ఆధ్వర్యాన జరిగే కార్యక్రమాలను అమలుజరిపించడంలో జిల్లా కలెక్టరు శ్రీ వి గోవిందరాజన్, జిల్లా సహకార అధికారి శ్రీ సి హెచ్ సత్యనారాయణ, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎస్ బి సత్యనారాయణ అవిరళమైన కృషి చేస్తున్నారు

చిత్తూరులో ప్రధాని జన్మదినోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిత్తూరు, డిసెంబరు 1— చిత్తూరులో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జన్మదినోత్సవాన్ని వైభవోపేతంగా జరిపారు. ఎట్టిణమంతా 20 అంశాల ఆర్థిక కార్యక్రమం వ్రాసిన అట్టలతో అలంకరించారు.

రెండు కిలోమీటర్ల పొడవున ఊరేగింపు జరిగింది. ఈ ఊరేగింపులో నాదస్వరం, కోలాటం, భజనలు, పిగాలి నృత్యం ప్రదర్శించారు. కలెక్టరు కార్యాలయం నుంచి సమావేశ స్థలికి ఈ ఊరేగింపు వెళ్ళడానికి మూడు గంటలు పట్టింది. ఊరేగింపు అగ్రభాగాన కాంతికిచిహ్నమైన శ్వేతాశ్వం వుంది. ఊరేగింపులో చెక్కబొమ్మలు, నమిత అధ్యక్షులు వివిధ రాజకీయ పక్షాలు ఎక్కడ వాటు వున్నారు.

రాయలసీమ అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ కె. వి. నరసయ్య రాష్ట్ర మంత్రి శ్రీ నివాస్, చేనానందరావు పులిసు అంపంగా అలంకరించిన ట్రాక్టర్ తీసుకొని వెళ్ళారు

మహిళా గ్రంథాలయానికి భూమిపూజ

ప్రపంచ జన్మదినోత్సవం సందర్భంలో [illegible] మహిళా గ్రంథాలయానికి [illegible] శ్రీ [illegible] రాష్ట్ర మంత్రి శ్రీ [illegible] శ్రీ [illegible] ప్రారంభించారు. [illegible] స్థానిక [illegible] శ్రీమతి సరళా [illegible] అధ్యక్షత వహించారు.

